వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 263 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మార్చి 2025 | వెల : రూ 10/-




బీఎస్పీ ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ ఇంచార్జి



# బీసీలకు 52% రిజర్వేషన్లు ఇవ్వాలి

-బీఎస్పీ ఏపీ సమన్వాయకర్త డాక్టర్ పూర్ణచంద్రరావు

-పూర్ణచంద్రరావు వాగ్దానాన్ని మద్దతు తెలిపిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి మరియు అమరేందర్

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్

రాష్ట్రంలో కూలగానన చేసి మొత్తం జనాభాలో 52 మంది బీసీలు ఉన్నట్లు లెక్క గెలిచారని, అందువల్ల వారికి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల పదవుల్లో 52 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని మాజీ డిజిపి, బీఎస్పీ సమన్యాయకర్త డాక్టర్ పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు ఈ మేరకు ప్రెస్ క్లబ్ నందు ఆయన విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు, బీసీ కుల గణన చేయాలని జాతీయ ఆప్తంగా డిమాండ్ వచ్చింది. ఈ నైపద్యంలో రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం సచివాలయాల సిబ్బందితో కుల గణన చేయించింది. 2024 జనవరి,ఫిబ్రవరి నెలల్లో ఈ కులగనన అన్ని జిల్లాల్లోనూ చేశారు. బీహార్ లోను ఇలాగే చేశారు. ఇక్కడ 65 శాతం బీసీలు ఉన్నట్లు తెలియడంతో ఆ రాష్ట్రంలో వారికి 65% రిజర్వేషన్ ఇవ్వనున్నట్లు అక్కడి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రకటించారు. మరి మన రాష్ట్రంలోనూ అలాగే ఎందుకు రిజర్వేషన్లు కల్పించడం లేదు? కమ్మల కన్నా కేవలం రెండు శాతం మాత్రమే తక్కువగా ఉన్న రజకుల నుంచి.. స్వాతంత్ర వచ్చిన తర్వాత ఇప్పటివరకు కేవలం ఒకే ఒక ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు ఇక వడ్డెర నుంచి ఇప్పటివరకు ఒక్కరంటే ఒక్కరు ఎమ్మెల్యే కూడా లేరు, రాష్ట్రంలో కులాల వారిగా ఎవరెవరు ఎంతమంది అన్నా లెక్కలన్నీ ముందే బయటకు వచ్చిన, నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీటిని బయట పెట్టకుండా కేవలం తన ప్రచారానికి కొంతమేర వాడుకున్నారు. నిజంగా అప్పుడే జగన్ వీటిని బయటపెట్టి ఉంటే కొంతైనా మంచి పని చేశారని అందరూ చెప్పుకునేవారు. ఇక అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి పార్టీలు కూడా ఈ లెక్కలను ఏమాత్రం బయట పెట్టకుండా.. స్వార్థంతో కేవలం కొంతమందిని మాత్రమే పైకి తీసుకొస్తూ మొత్తం అణగారిన వర్గాలన్నింటిని ఉద్ధరిస్తున్నట్లు చెబుతున్నాయి. రాష్ట్రంలో రెడ్డి కులస్తులు-20,84,416 మంది, కమ్మ కులస్తులు 14 లక్షల 32,725 మంది, వైశ్యులు 7,81,685 మంది, బ్రాహ్మణులు-3,62,728 మంది ఉన్నారు, రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కల ప్రకారం రాష్ట్రంలో బీసీలు 51.63 శాతం, ఓసీలు 23.54 శాతం, ఎస్పీలు 18 80 శాతం, ఎస్సీలు 18.80 శాతం. ఎస్టీలు 5.86 శాతం ఉన్నారు . వివిధ పార్టీలు కుల గణన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంటే అసలు ఈ విషయమే తెలియనట్లుగా కూటమి ప్రభుత్వం నైపుణ్య గణనా చేస్తామంటూ అందర్నీ మభ్యపెడుతుంది. రాష్ట్ర జనాభా మొత్తం మీద కేవలం 4. 82% మాత్రమే ఉన్న రెడ్డి కులస్తుల ఆధిపత్యం లో గత ప్రభుత్వం నడిచింది. అంతకంటే తక్కువగా 3.51 శాతం మాత్రమే ఉన్న కమ్మ కులస్తుల ఆధిపత్యం లో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తుంది. మా కులాల జనాభా తగ్గినట్లుగా రిజర్వేషన్లు ఇవ్వకపోతే మిమ్మల్ని మేము ఎందుకు ఎన్నుకోవాలి అని పూర్ణచంద్రరావు ప్రశ్నించారు. దీని మద్దతుగా తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి మరియు తరిగొప్పుల అమరేందర్ పూర్ణచందర్రావు చేసిన ఈ వాగ్దానాన్ని మద్దతు గా ఉండి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది.



తరిగొప్పుల అమరేందర్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 263 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మార్చి 2025 | వెల : రూ 10/-



## ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

- మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లు
- ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ మార్చి 26

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ -మిగతా 3 లో

# నేరాలపై కఠినంగా ఉంటాం

**బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్**



- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ మార్చి 26

బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. -మిగతా 3 లో

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

**30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**



- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ మార్చి 26

రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా -మిగతా 3 లో



## కేటీఆర్ వర్సెస్ భట్టి

- అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
- నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ మార్చి 26

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. -మిగతా 3 లో



## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

-స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు
-మీడియాతో విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ మార్చి 26

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. -మిగతా 3 లో



## కాళేశ్వరం ఎలావినియోగించాలో చూపిస్తాం

- చేతకాకపోతే తప్పుకోవడం మేలు
- దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం
- ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీష్ రెడ్డి

సూర్యాపేట, ప్రజా స్వేచ్ఛ మార్చి 26

కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందని -మిగతా 3 లో

## తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

**వందశాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు**




హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ మార్చి 26

తెలంగాణ రాష్ట్రంలో యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు ప్రత్యేకంగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం సహాయం చేయడానికి ప్రభుత్వం వివిధ చర్యలను అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. -మిగతా 3 లో



## భూ భారతి పై వాడీవేడి చర్చ

**ధరణి పేరుతో బీఆర్ఎస్ దగా చేసింది**

- భూ భారతి కాదు..భూ హారతి అన్న పల్లా
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ మార్చి 26

తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా -మిగతా 3 లో


# ట్రైనింగ్ సందర్భంగా.. గాలిలో ఢీకొట్టిన ఫైటర్ జెట్స్



పారిస్ ప్రజా స్వేచ్ఛ మార్చి 26

శిక్షణ సందర్భంగా విన్యాసాలు నిర్వహిస్తుండగా రెండు ఫైటర్ జెట్ విమానాలు గాలిలో ఢీకొట్టాయి. అయితే పైలట్లు పారాచూట్ల సహాయంతో దూకేశారు. గాయపడిన వారు స్పృహతప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఫ్రాన్స్‌లోని సెయింట్ డైజియర్ ప్రాంతంలోని ఎయిర్ బేస్ సమీపంలో ఈ సంఘటన జరిగింది. రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రేనియన్ పైలట్లకు ఫ్రాన్స్ శిక్షణ ఇస్తోంది. ఇందులో భాగంగా మార్చి 25న ఫ్రెంచ్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఆల్ఫా జెట్ విమానాలతో ట్రైనింగ్ జరిగింది.కాగా, గాలిలో విన్యాసాల సందర్భంగా రెండు జెట్ విమానాలు ఢీకొన్నాయి. ఒక విమానం కూలిపోవడంతో మంటలు ఎగసిపడ్డాయి. ఇద్దరు పైలట్లు, ఒక వ్యక్తి పారాచూట్ల సహాయంతో ఆ విమానం నుంచి బయటపడ్డారు. అయితే కిందపడిన వారు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. ఆ ముగ్గురు స్పృహతప్పినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఫైటర్ జెట్లు గాలిలో ఢీకొన్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# నటి ఐశ్వర్యారాయ్ కారుకు ప్రమాదం..



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ మార్చి 26

అందాల తార ఐశ్వర్యారాయ్ కారుకు ప్రమాదం జరిగింది. ముంబైలో లోకల్ బస్సు ఆమె వాహనాన్ని వెనకనుంచి ఢీకొన్నట్టు బాలీవుడ్ షాదీస్ తెలిపింది. దాంతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయినట్టు వెల్లడించింది. ఆ కారులో ఐష్ ప్రయాణించడం లేదని తెలిసింది. ఆమె బాడీగార్డ్స్ కారును అక్కడే వదిలేసి వెళ్లిపోయారని సమాచారం. ఏదేమైనా ఆమె క్షేమంగా ఉండాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో పై చర్యలు తీసుకోవాలి.

-మృతి చెందిన ఒక్కొక్క కార్మికునికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

-తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యం



భద్రాచలం టౌన్, ,ప్రజా స్వేచ్ఛ మార్చి 26

ఏజెన్సీ చట్టాల్ని తుంగలో తొక్కి ఇష్టా రాజ్యాంగ బిల్డింగులు కడుతున్న వాటిపై చర్యలు తీసుకోకుండా వ్యవహరించిన భద్రాచలం గ్రామపంచాయతీ ఈవోను సస్పెండ్ చేయాలనీ అంబేద్కర్ యువజన సంఘం ,తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాలను ప్రోత్సహిస్తూ అమాయకులైన కార్మికుల చావుకు కారణమైన ఇఒ పై తగిన చర్యలు తీసుకొని, వెంటనే బాధితులకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు.అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ ఇస్తున్న గ్రామపంచాయతీ ఇఒ పై చర్యలు తీసుకోవాలని,కార్మికుల మరణాలకి కారుకులైన ఈఓపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.గత కొంతకాలం నుండి భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆఫ్టర్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం అని అన్నారు. గ్రామపంచాయతీ ఈవో కు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసిన పై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ ఫలితంగా భద్రాచలం పట్టణంలో బుధవారం బిల్లింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారుకులైన గ్రామపంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

-ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు

-రేవంత్ మంచోడు కాబట్టే..మీరు మాట్లాడుతున్నారు

-అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు




హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ మార్చి 26

అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు.పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ పీసీసీ పదవిని రూ. 50 కోట్లకు కొన్నదని కోమటి రెడ్డి అన్నాడని కెటిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మీకు నాయకుడే లేడు.. సభకు రావడమే మానేశారని తెలిపారు. ప్రజల సమస్యలు చెప్పడానికి సభకే రావడం లేదు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు. లేకుంటే నిన్నటి నుంచి ఒకలెక్కా.. ఇవాళ్టి నుంచి ఇంకో లెక్క అన్నట్టు ఉండేది.సైరన్ సప్పుడు లెకుండా తిరుగుతున్నారు కాబట్టి వాళ్ళు అంత పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ లీడర్లు అందరి ఫోన్లు ట్యాప్ చేసి అధికార దాహానికి బలై పోయారు. అహంకారంతో సాగింది బీఆర్ఎస్ పాలన.. మేము ఆరుగురం ఉన్నప్పుడు మా గొంతు నొక్కారు. సభ మీ సొంతమా అని అడిగారు. ఇప్పుడు నేను అడుగుతున్న.. సభ మీ సొంతమా మరి.. వచ్చినప్పటి నుండి ఒకటే గొడవ.. మీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.. ఆ టైమ్ ప్రజల కోసం కేటాయిస్తే చాలు అని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

# త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం

మండుటెండల్లో రాజకీయ నేతలకు పరీక్ష



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ మార్చి 26

త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం సాగుతోంది. అలాగే మంత్రివర్గ విస్తరణ కూడా జరుగనుందని ప్రచారం సాగుతోంది. అనేక హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న అధికార కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతోంది. మొన్నటి ఫిబ్రవరిలో అని ఊరించారు. బిసి, ఎస్పీ రిజర్వేలషన్లపై హామీలను నెరవేర్చామని అంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలని చూస్తోంది. ఇప్పుడు రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా ఉందని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్న భావనలో బిఆర్ఎస్, బిజెపి నేతలు ఉన్నారు. అందుకే ఏప్రిల్, మేలో స్థానిక ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్దం చేస్తున్నాయి. మండుటెండలు తెలంగాణతో పాటు ఎపిలోనూ వివిధ పార్టీల కార్యకర్త లకు పరీక్ష పెట్టబోన్నాయి. అన్ని పార్టీలు కూడా ఆందోళనలకు సిద్దం అవుతున్నాయి. స్థానపిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఇందుకోసం వివిధ కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాయి. వచ్చే నెలలో బిఆర్ఎస్ వార్షికోత్సవం ఉంది. అలాగే కెటిఆర్ పాదయాత్రను ప్రకటించారు. కాంగ్రెస్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది. ఎపిలో టిడిపి కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో పలు కార్యక్రమాలు చేయనుంది. ఈ క్రమంలో పార్టీల్లో ఉన్న కార్యకర్తలంతా ఎండల్లో పడి పోరాడాల్సి ఉంటుంది. ఎండలు ఆందోళనకరంగా పెరుగుతున్న దశలో పార్టీల కార్యక్రమాలుమరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రజలు ఇంటిపట్టున ఉండి దూరంగా ఉందా మనుకున్నా రాజకీయాల కారణంగా బయటకు రాక తప్పని పరిస్థితులు వస్తున్నాయి. వరుస ఆందోళనతో అధికార పార్టీతో పాటు అనేక పార్టీల కార్యకర్తలు నానాయాతన పడుతున్నారు. మార్చి ఎండలే కదా అని సర్దుకున్నా ఇప్పుడు మండుటెడల్లో ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ఎక్కడ వెనకబడి పోతామో అన్న భయంతో నేతలు కార్యకర్తలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. దీనికితోడు రేపటి రాజకీయ పోరాటాలకు ఇప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. అన్ని పార్టీలు మళ్లీ పోటీకి సమాయత్త మవుతున్నాయి. స్థానిక గెలుపు గుర్రాలను బరిలో దించి పాగా వేసేందుకు వ్యూహారచన చేస్తున్నాయి. ఇప్పటి నుంచే పట్టుపెంచు కునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాలు రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. మరోవైపు ఎండలతో కార్యకర్తలు వాపోతున్నారు. వేసవిని తలచుకుంటేనే భయం వేస్తోందని అంటున్నారు. మొత్తంగా రాజకీయాపార్టీలు తమాందోళనా కార్యక్రమాలతో ఎండలకు మించి పరీక్ష పెడుతున్నాయి. మళ్లీ పార్టీల హడావిడితో తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలు కానుంది. సర్పంచ్ ఎన్నికలంటే జిల్లాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వామపక్ష నేతలు కూడా మెల్లగా తమ గళాన్ని పెంచారు. ఒకేసారి అన్ని పార్టీలు రోడ్లపైకి వస్తుండడంతో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్



కరీంనగర్,ప్రజా స్వేచ్ఛ మార్చి 26

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై దొంగతనం కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేయొద్దనీ, అలా చేస్తే సంబంధిత భూ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి, ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో ఇసుక నిల్వలపై గడ్డి కప్పి ఉంచేవారని, ప్రస్తుతం ఎవరికీ అనుమానం రాకుండా ఇసుకపై ఎర్రమట్టి నింపుతున్నారని చెప్పారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్, క్యూఆర్‌టీ విభాగాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

# దారుణం.. 8 ఏండ్ల చిన్నారిపై లైంగికదాడి



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ మార్చి 26

మహిళలపై, బాలికలపై జరుగుతున్న లైంగికవేధింపుల ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనుషులు రోజు రోజుకు విచక్షణ కోల్పోయి.. మృగాళ్ల ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా, కామాంధుల ఆకృత్యాలకు అడ్డుకట్ట పడట్లేదు. ఈ క్రమంలో ఏపీలోని విశాఖ జిల్లాలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 ఏండ్ల చిన్నారిపై ఓ కీచకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పలుమార్లు ఆ చిన్నారిని లైంగిక వేధింపులకు పాల్పడినట్టు సమాచారం. ఈ క్రమంలో బాలిక తల్లిదండ్రులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేరాలపై కఠినంగా ఉంటాం

(మొదటి తరువాయి)

అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷−లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

# కేటీఆర్ వర్సెస్ భట్టి

(మొదటి తరువాయి)

స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్‌ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

(మొదటి తరువాయి)

సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్‌ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్‌ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు.కమిషన్ కె అంటే కాళేశ్వరం, కరెంటు కొనుగోళ్లు, కాకతీయ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చురకలంటించారు. శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్‌ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్‌ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్‌ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్‌ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్‌ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

# భూ భారతి పై వాడీవేడి చర్చ

(మొదటి తరువాయి)

రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్‌ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్‌ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు. భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్‌ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్‌ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. వీఆర్‌ఏ వ్యవస్థను మళ్ళీ తీసుకొస్తామని.. వీఆర్‌ఏలు కావాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్‌ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు.

# ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

(మొదటి తరువాయి)

పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హాల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

(మొదటి తరువాయి)

'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

(మొదటి తరువాయి)

ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మండలాలు, సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50 వేల విలువైన యూనిట్లకు 100 శాతం రాయితీ కల్పిస్తారు. ఈ పథకం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విధివిధానాలు ఇలా ఉన్నాయి. కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం యూనిట్లలో 25 శాతం మహిళలకు.. దీనిలో వితంతు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్నవారికి.. స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసి.. సంబంధిత పత్రాలను జతచేసి మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయాలి. ఇటువంటి పథకాల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయల కుటుంబ ఆదాయం, పట్టణాల్లో 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారు ఈ పథకంలో భాగస్వామి కావచ్చు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలు జతచేయాలి. వాటిలో రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి.

# కాళేశ్వరం ఎలావినియోగించాలో చూపిస్తాం

(మొదటి తరువాయి)

అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాళేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశాడని.. కాంగ్రెస్ వచ్చాక ఆర్థిక రంగం మొత్తం కుదేలై వెనకబడే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీా జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ పదేళ్ల కష్టం నామరూపల్లె లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.. చివరి పంటకు సాగుకైన నీటిని విడుదల చేయాలన్నారు.

# సంపాదకీయం

## న్యాయవ్యవస్థ పతనానికి కారణం ఎవరు?

మృగాలు వేటాడి తమ ఆకలిని తీర్చుకున్న తర్వాత శాంతిస్తాయి కాని అవినీతి అనే ఆకలి ఉన్న మనిషి అంత త్వరగా శాంతించడు. ఆఫీసుల్లో, రహదారుల కూడళ్లలో, ప్రార్థనా మందిరాల్లో అంతటా మనిషి మనిషిని వేటాడడం మనకు కనిపిస్తోంది. ఎన్నికల రాజకీయాల్లో కోట్ల రూపాయలు ప్రవహిస్తూనే ఉంటాయి. రాజకీయ పార్టీలకు నిధుల సమీకరణ ఎవరి ద్వారా చేయాలో బాగా తెలుసు. ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీకి నిధుల సమీకరణకు అనేక మార్గాలు ఉంటాయి. ఎందుకంటే అన్ని వ్యవస్థలూ వారికి అనుకూలంగా పనిచేస్తాయి. హవాలా మార్గాలు దేశమంతటా విస్తృతంగా పనిచేస్తూనే ఉంటాయి. పార్లమెంట్‌లో కీలకమైన ఓటింగ్ జరిగినప్పుడు ప్రజాప్రతినిధులను ప్రలోభపరిచిన ఉదంతాలు, నిండు సభలో నోట్ల కట్టలు రెపరెపలాడిన సంఘటనలు ఎన్నో. ఈ దేశంలో పెద్ద నోట్ల రద్దు జరిగినప్పుడు కూడా డబ్బు ప్రవాహం ఆగనే లేదు. అప్పుడప్పుడూ ఆదాయపన్ను శాఖ, ఈడీ అధికారులు దాడులు చేసి కోట్ల రూపాయల నోట్ల కట్టలను ఏ మంత్రి పీఏ ఇంటిలోనో, ఏ అధికారి నివాసంలోనో పట్టుకున్నట్లు వార్తలు వస్తాయి. కాని ఇది కంటితుడుపు మాత్రమే.భారతదేశంలో అవినీతి సర్వాంతర్యామి. 62 శాతం మంది భారతీయులు తమ పనులకోసం ఎప్పుడో ఒకప్పుడు లంచాలు చెల్లించినవారేనని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. గత ఏడాది ఈ సంస్థ ప్రకటించిన నివేదిక ప్రకారం 180 దేశాల్లో భారతదేశం అవినీతి 96వ ర్యాంకును సాధించింది. స్కూలు అడ్మిషన్ల నుంచి సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలు వరకూ ఏ రంగమూ అవినీతికి మినహాయింపు కాదని, లైసెన్స్‌రాజ్ రద్దయినా ఈ దేశంలో ప్రైవేట్ రంగం అత్యధికంగా ప్రభుత్వ రంగంలో పెద్దల చుట్టూ తిరగాల్సి వస్తోందని అందరికీ తెలుసు. 'భారత దేశంలో ఏ బడా ప్రైవేట్ సంస్థ ప్రభుత్వ ప్రాపకం లేకుండా ఎదిగిందో చెప్పండి'. అని కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి ఒక సందర్భంలో ప్రశ్నించారు. భారత దేశంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ఎంత బలంగా వేళ్లూనికొని ఉన్నదో రాజకీయ నాయకుల కంటే ఎవరికి ఎక్కువ తెలుసు? ఈ నేపథ్యంలో గతవారం ఢిల్లీ హై కోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్లకట్టలు దొరికాయని వార్తలు రావడం పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. న్యాయమూర్తులు సంపాదనకు అతీతులని ఈ దేశంలో ఎంతమంది విశ్వసిస్తున్నారు? న్యాయమూర్తులను ప్రలోభపెట్టి తీర్పులను అనుకూలంగా తెప్పించుకునేందుకు, లేదా కేసులను వాయిదా వేయించుకునేందుకు నిరంతర ప్రయత్నాలు చేసేవాళ్లు నిరంతరం ఎక్కడో ఒకచోట తటస్థిస్తూనే ఉంటారు. 'న్యాయమూర్తులేమీ దేవతలు కాదు, వారు కూడా ఇదే సమాజంలో భాగం' అని ప్రముఖ న్యాయవాది రాంజెత్మలానీ ఒక సందర్భంలో చెప్పారు. న్యాయవ్యవస్థ లోపాల గురించి అనేక రచనలు వచ్చాయి. రావి శాస్త్రి న్యాయవ్యవస్థలో కుళ్లును బట్టబయలు చేశారు. 'కోర్టు అంటే ఏమిటో తెలుసా.. అదొక పెద్ద అడవి. అడవిలోకి వచ్చినవాడిదే పొరపాటు కాని మనది కాదు. అక్కడ హైనాల వంటి పెద్ద పెద్ద జంతువులుంటాయి. జాగ్రత్తగా ఉండకపోతే అవి మననే తినేస్తాయి..' అని రావి శాస్త్రి రచించిన 'మాయ' అనే కథలో న్యాయస్థానాల గురించి అభివర్ణిస్తారు. 'ప్లీడరు బాబూ సెప్తున్నా విను. ఏ మనిషీ మంచోడని ఎవరు చెప్పినా నేను నమ్మను. ఈ లోకంలో డబ్బూ యాపారం తప్ప మరేటీ లేదు' అని ముత్యాలమ్మ అనే సారా అమ్ముకునే స్త్రీ ద్వారా ఆయన చెప్పిస్తారు. న్యాయమూర్తుల్లో ఎంత శాతం మంది అవినీతిపరులో అన్న విషయంపై చాలా కాలంగా చర్చ జరుగుతూనే ఉన్నది. సుప్రీంకోర్టు, హై కోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న మార్కండేయ కట్జూ కూడా ఒకప్పుడు వ్యాఖ్యానించారు. మార్కండేయ కట్జూ కూడా యశ్వంత్ వర్మ మాదిరే అలహాబాద్‌కు చెందినవారే. అలహాబాద్ హై కోర్టులో తీవ్ర అవినీతికి పాల్పడుతున్న న్యాయమూర్తుల జాబితాను తాను అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లహోటీకి ఇచ్చానని, కాని ఆయన ఏ చర్యా తీసుకోలేదని ఖట్జూ వెల్లడించారు. తాను వారి అవినీతి గురించి సాక్ష్యాధారాలతో సహా బయటపెడతానని ఖట్జూ అన్నప్పుడు అలా చేయవద్దని జస్టిస్ లహోటీ ఆయనను బతిమిలాడారు. 'దయచేసి అలా చేయకండి. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి మనమే ప్రచారం చేస్తే రాజకీయ నాయకులు దాన్ని తమకు అనువుగా వాడుకుంటారు. జాతీయ జ్యుడిషియల్ కమిషన్‌ను నియమిస్తారు.' అని జస్టిస్ లహోటీ ఆయనను అభ్యర్థించారు. అవినీతిపరులైన ఆ న్యాయమూర్తుల్లో కొందరిని బదిలీ చేసి ఊరుకున్నారు. ఇప్పుడు జస్టిస్ యశ్వంత్ వర్మ విషయంలో అదే జరిగింది. అసలు న్యాయవ్యవస్థలో ఉన్న బలహీనతలను అధికారంలో ఉన్నవారు వాడుకొననిది ఎప్పుడు? అధికారంలో ఉన్న ప్రతి ప్రభుత్వం న్యాయవ్యవస్థ తనకు అనుకూలంగా ఉండాలనే భావిస్తుంది. దీన్ని ప్రతిఘటించి తన స్వతంత్రతను కాపాడుకునే ప్రయత్నాలు చేసిన, ప్రభుత్వాలు తప్పు చేస్తే నిలదీసిన న్యాయమూర్తులు లేకపోలేదు. న్యాయమూర్తుల నియామకాల్లో రాజకీయ జోక్యం ఉండరాదని తొలి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కానియా నెహ్రూకు లేఖ రాసి స్పష్టం చేశారు. 1994లో జస్టిస్ వెంకటాచలయ్య పదవీవిరమణ తర్వాత ప్రభుత్వాలను బలంగా ప్రశ్నించే ప్రధాన న్యాయమూర్తులు అడపాదడపా మాత్రమే ప్రత్యక్షమవుతున్నారు. క్రమంగా న్యాయవ్యవస్థ బలహీనపడుతున్నదనే అభిప్రాయం సర్వత్రా ఏర్పడుతోంది. ఢిల్లీ హై కోర్టు న్యాయమూర్తి నివాసంలో డబ్బులు దొరకడం గురించి అనేక కథనాలు వచ్చినప్పటికీ ఎక్కడా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అదంతా ఆయన ఊళ్లో లేనప్పుడు జరిగిన కుట్ర అని, దీని వెనుక పెద్ద రాజకీయ వ్యూహం ఉన్నదని వాదించేవారు కూడా ఉన్నారు. అత్యంత శక్తివంతమైన ఢిల్లీ హై కోర్టు, కొలీజియంపై అలహాబాద్‌కు చెందిన న్యాయమూర్తుల పట్టు ఉన్నదని, దాన్ని సడలించేందుకే ఈ ఉదంతం జరిగిందని ఒక సీనియర్ న్యాయవాది చెప్పారు. ఏది ఏమైనా ఈ ఉదంతంతో ప్రభుత్వానికి న్యాయవ్యవస్థపై పట్టు బిగించే అవకాశం లభించిందని మాజీ న్యాయమూర్తి ఒకరు అన్నారు. గతంలో జస్టిస్ లహోటీ భయపడినట్లే జాతీయ జ్యుడిషియల్ కమిషన్ నియామకానికి మరోసారి ప్రభుత్వం ప్రయత్నించేందుకు రంగం సిద్ధమవుతున్నదేమో? న్యాయ వ్యవస్థ తీవ్రంగా అప్రతిష్ఠపాలయినప్పుడు దాన్ని సరిదిద్ది న్యాయమూర్తుల నియామకాన్ని ఒక స్వతంత్ర సంస్థకు అప్పజెప్పేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజలు హర్షించవచ్చు. కాని న్యాయవ్యవస్థ బలహీనపడటానికి బాధ్యులు ఎవరు? ఒక ప్రైవేట్ కంపెనీకి అనుకూలంగా తీర్పునిచ్చేందుకు ఒక హై కోర్టు అదనపు న్యాయమూర్తి మరో ఇద్దరు న్యాయమూర్తులను ఒత్తిడి చేశారన్న ఫిర్యాదుపై ఇటీవల లోక్‌పాల్ విచారణకు సిద్ధపడితే సుప్రీంకోర్టు స్టే విధించింది. 'ఇది చాలా ఆందోళనకరం' అని జస్టిస్ గవాయి వ్యాఖ్యానించారు.

## బిహార్‌లో మరో కుమార సంభవం?


ఢిల్లీ దంగల్ తరువాత రాజకీయ రణ రంగస్థలం బిహార్‌కు మారింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా యూపీలో ఎదురైన పరాజయ – పరాభవాల నుంచి తేరుకొని, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వరుస విజయాల ఊపుమీదున్న బీజేపీ – రాజధానిని దక్కించుకున్నంత సునాయాసంగా బిహార్‌లో ప్రభావ –ప్రాభవాలు చాటుకోగలదా అన్నది ప్రస్తుతానికి అనుమానమే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఆరేడు నెలల గడువు ఉన్నప్పటికీ, ఇప్పటికే రంగు మారుతున్న రాజకీయం భవిష్యత్తు చిత్రపటాన్ని సూచాయగా ఆవిష్కరిస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి నితీశ్ అడుగుజాడల్ని అనుమానాలు నీడల్లా వెన్నాడుతున్నాయి. ఆరో దశకం చివర్లో హరియాణాలో పురుడుపోసుకున్న 'ఆయారామ్.. గయారామ్' సంస్కృతిని పునికిపుచ్చుకొని, రాష్ట్రంలో ఏ పార్టీ గెలిచినా.. తనే ముఖ్యమంత్రిగా ఉండేలా పల్టురామ్ అవతారమెత్తిన నితీశ్, వయసు మీద పడిన దృష్ట్యా మరోసారి అలాంటి దుస్సాహసానికి తెగబడకపోవచ్చు.కానీ, అధికారాన్ని సునాయాసంగా వదులుకోరని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు. అందుకు ఆయన ఎలాంటి ఎత్తుగడలు వేస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరం. బిహార్‌లో రాజకీయ వాతావరణం యూపీ తదితర రాష్ట్రాల కన్నా పూర్తిగా భిన్నమైనది. హిందుత్వానికి పట్టుకొమ్మ వంటి యూపీలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని అయోధ్య రాముడే గట్టెక్కించలేకపోయాడు. ఇక బిహార్‌లోనైతే హిందూ సమాజం నూటికి నూరుపాళ్లు కులాలు, వర్గాలుగా చీలికలు పేలికలై ఉంది. హిందుత్వ గొడుగు నీడలోకి చేరి, ఒకే ఓటు బ్యాంకుగా.. ఉమ్మడిగా ఓటు వేసే పరిస్థితి ఎంత మాత్రం లేదు. అలాంటిది, బిహార్‌లో మళ్లీ అధికారంలోకి వస్తే సీతామాత ఆలయం నిర్మిస్తామంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇవ్వడాన్ని బట్టి చూస్తే... ఒక ఎన్నికల వ్యూహకర్తగా ఆ రాష్ట్రంలో క్షేత్రస్థాయి పరిస్థితి అంచనాలో ఆయన, బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా విఫలమవుతున్నాయేమో అనిపిస్తోంది. మరోవైపు ఢిల్లీ ఎన్నికల్లో 'బిగ్ జీరో'గా మిగిలిపోయాక బేరమాడే శక్తిని మరింతగా కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్తుందనేది చూడాల్సిందే. ఎన్నికల పోరాటం స్థూలంగా చూస్తే లాలూప్రసాద్ యాదవ్ సారథ్యంలోని ఆర్జేడీ, నితీశ్ కుమార్ నాయకత్వంలోని పాలక జేడీ(యు) మధ్యేనని అనిపిస్తున్నప్పటికీ, అసలు సిసలు యుద్ధం జరిగేది



మాత్రం కాంగ్రెస్, బీజేపీల నడుమే. ముఖ్యమంత్రి నితీశ్ కుమారే తమ సీఎం అభ్యర్థిగా గోదాలోకి దిగాలని బిహార్ సంకీర్ణ సర్కారులో ప్రధాన భాగస్వామిగా ఉన్న బీజేపీ నిర్ణయించడం అనూహ్యమేమీ కాదు. జేడీ(యు)కు 12 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ మనుగడకు అవెంతో కీలకం. ఈ దృష్ట్యా జేడీ(యు)తో కలిసి సాగడం వినా బీజేపీ ముందు మరో మార్గం లేదు. అత్యధిక సీట్లు గెలుచుకున్న పార్టీ నుంచే ముఖ్యమంత్రి ఎంపిక జరగాలన్న మహారాష్ట్ర ఫార్ములాకు బీజేపీ బిహార్‌లో తిలోదకాలు వదులుకొనకా తప్పలేదు. అగ్రవర్ణాల్లో పట్టుకలిగి ఉన్న బీజేపీ, నితీశ్ కారణంగా కుర్మిలు, తీవ్ర వెనుకబడిన (ఈబీసీ) కులాల ఓట్లు గంపగుత్తగా తమ కూటమికే లభిస్తాయని, దాంతో మరోసారి మంచి మెజారిటీతో గద్దెనెక్కగలమని ఆశిస్తోంది. ఢిల్లీలో జీరో మార్కుతో డీలా పడిపోయిన కాంగ్రెస్ పార్టీ, బిహార్‌కు సంబంధించినంతవరకు లాలూ తనయుడు తేజస్వీ యాదవ్‌ను సీఎం చేయడం వరకే తన పాత్రను పరిమితం చేసుకునేలా కనిపిస్తోంది. తాను గెలవకపోయినా.. గెలిచే అవకాశం ఉన్న పార్టీని ఓడించే సత్తా మాత్రం కాంగ్రెస్‌కు పుష్కలంగా ఉందని ఢిల్లీ ఎన్నికల్లో తిరుగులేని విధంగా రుజువైన దృష్ట్యా, ఆర్జేడీ సైతం కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లు కేటాయించే అవకాశం కనిపిస్తోంది. అలాగని పెద్ద సంఖ్యలో స్థానాలు డిమాండ్ చేసే పరిస్థితిలో కాంగ్రెస్ ఉందా అంటే.. అదీ లేదు. మూడున్నర దశాబ్దాల క్రితం వరకు ఆ రాష్ట్రంలో ఏకఛత్రాధిపత్యం కాంగ్రెస్‌దే. అనేక కుంభకోణాలు, అరాచక పాలనతో బిహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చి, తీవ్ర అప్రతిష్ఠ మూటగట్టుకున్న ఆర్జేడీకి తోక పార్టీగా నేడు అది తయారైంది. లాలూ పార్టీని మరోసారి అధికార పీఠం మీద కూర్చోబెట్టేందుకు ఉపకరించే ఒక సాధనంగా మాత్రమే మిగిలిపోయింది. ఎంతటి దురవస్థ...! బిహార్ అసెంబ్లీలో 243 సీట్లు ఉంటే.. అందులో పాలక కూటమివి 138. వాటిలో జేడీ(యు)వి 48 కాగా, 84 సీట్లతో బీజేపీ ఆధిపత్యం కలిగి ఉంది. అయినప్పటికీ, నితీశ్ చంచల స్వభావం దృష్ట్యా దూకుడు ప్రదర్శించకుండా బీజేపీ తమాయించుకుంటూ వస్తోంది. ఇటీవలి మంత్రివర్గ విస్తరణ సందర్భంగా మొత్తం ఏడుగురిని కొత్తగా చేర్చుకున్న సీఎం నితీశ్ కుమార్, అందర్నీ బీజేపీ నుంచే తీసుకోవడం.. అందులోనూ రాజ్‌పుత్, కుష్వాహ, కుర్మి, భూమిహార్లకు చోటు ఇవ్వడం ద్వారా బీజేపీతో మైత్రి కొనసాగింపునకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు బలమైన సంకేతాలు పంపారు. అటు లాలూ సైతం రాజకీయ వ్యూహాల్లో ఆరితేరిన నేతే. తన కుమారుడిని ఎలాగైనా గద్దెనెక్కించే క్రమంలో ముఖ్యంగా ఎం%–%వై(ముస్లిం%–%యాదవ ఏకీకరణ) సూత్రాన్ని ఆయన అనుసరిస్తున్నారు. 18 శాతం ముస్లిములు, 17 శాతం యాదవుల ఓట్లకు ఆయన గురిపెట్టారు. కానీ.. ఈ మధ్య జరిగిన ఉప ఎన్నికల్లో నాలుగైదు శాతం యాదవుల ఓట్లు ఎన్డీఏ కూటమికి పడినట్లు గణాంకాల్లో వెల్లడి కావడం.. లాలూకు కలవరం కలిగించే పరిణామమే. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్, తన జన స్వరాజ్ పార్టీ తరఫున 30 - 40 మంది ముస్లిం అభ్యర్థులను రంగంలోకి దింపే అవకాశం ఉంది మజ్లిస్ సైతం తన ఉనికిని బలంగా చాటుకునేందుకు సిద్ధపడుతోంది. ఈ దృష్ట్యా.. కాంగ్రెస్ ఆర్జేడీ కూటమికి ముస్లిములు పూర్తిస్థాయిలో ఓట్లు వేస్తారా అన్నది అనుమానమే. నితీశ్ కుమార్ ఆరోగ్య పరిస్థితి ఇటు ఎన్డీయే కూటమినీ ఆందోళనకు గురిచేస్తోంది. ఇటీవల ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి దూరంగా ఉన్న నితీశ్, కొంతకాలంగా పలు కార్యక్రమాలకు గైర్ హాజరవుతున్న తీరు %–% విపక్షం చేతిలో తాజా ఆయుధంగా మారే సూచనలు ఉన్నాయి. నితీశ్ కుమారుడు నిశాంత్ కుమార్ బిహార్ రాజకీయాల్లోకి అరంగేట్రం చేయవచ్చునన్న ఊహాగానాలు... ఈ నేపథ్యంలో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. దేశంలో ఇప్పటికే 30కి పైగా శక్తివంతమైన రాజకీయ కుటుంబాలు చక్రం తిప్పుతున్నాయి. బిహార్‌లోను ఇద్దరు వారసులు తేజస్వీ యాదవ్, చిరాగ్ పాసవాన్ తమదైన ముద్ర వేశారు.

## పర్యావరణ విధ్వంసం !

దేశంలో ఎండలు ముదురుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణమవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి



విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుధ్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది.ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.

# అక్రమ బోరుబావి సీజ్



**చిలిపిచేడ్ మార్చి26 ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పరిధిలోని జగ్గంపేట గ్రామ శివారులో గల పెద్ద చెరువు నుండి చిమక్క చెరువుకు వెళ్లే కట్టు కాలువలో గ్రామానికి చెందిన కడారి పోచయ్య అక్రమంగా బోరు వేసినట్లు సమాచారం తెలుసుకున్న చిలిపిచేడ్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ చౌహాన్ అక్కడికి వెళ్లి అక్రమంగా కాలువలో ఉన్న బోరు బావిని సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తోపాటు మండల అధికారులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు

**-చిలిపిచేడ్ ఎస్సై నర్సింలు**



**చిలిపిచేడ్ మార్చి 26 ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై నర్సింలు మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్లు జరుగుతున్నందున వాటిపై బెట్టింగ్ రాయుళ్ల చేతివాటం ఎక్కువగా ఉంటుందని దానికి యువకులు బలి కావద్దని తెలుపుతూ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై యాప్స్ ల ద్వారా ఎవరైనా బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు, పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో, ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రధానంగా తమ పిల్లలు ఏమి చేస్తున్నారో విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందని బెట్టింగ్ వ్యవహారంలో యువకులు ఎక్కువగా పాల్గొంటున్నారని తెలియజేశారు. అవసరాలకు మించి వారికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారుతుందని దాని పరివహసనం చాలా ప్రమాదకరమని మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న యువకులు ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై నర్సింలు తెలియజేశారు.




**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**

**రిటైర్డ్ తెలంగాణ యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) పూర్ణచందర్రావు ఐపీఎస్ గారిని కలిసిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# నడి రోడ్డుపై న్యాయవాదుల దారుణ హత్యలు





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ మార్చి 26 ప్రజా స్వేచ్ఛ**
ఈ రాష్ట్రంలో గతి తప్పుతున్న నేర వ్యవస్థలు తెలంగాణ రాష్ట్రానికి హెూం శాఖామాత్యుడే లేని దురవస్థలు నాటి పాలకులు నేటి ఏలికలు దొందూ దొందే వీళ్లిద్దరి పాలనలో నేరాలు ఘోరాలు లైంగిక వేధింపులు మానభంగాలు భూఖబ్జాలు దురాక్రమణలుజి షరా మామూలే.. రాజకీయ దళారులే నాయకులైతే భూకబ్జా కోరులే ప్రజాప్రతినిధులైతే శాంతి భద్రతలు గాల్లో పెట్టిన దీపాలే. గతంలో హైకోర్టు న్యాయవాది అశోక్ రెడ్డి హత్యోదంతం తదనంతరం 17-2-2021న పట్టపగలు నడిరోడ్డుపై కత్తులతో గట్టు వామన్ రావ్ నాగమణి న్యాయవాద దంపతుల్ని అత్యంత పాశవికంగా నరికి చంపిన ఉదంతం నిన్న సూర్యోదయాన జనం మధ్య నడుస్తున్న న్యాయవాది ఇజ్రాయిల్ ను నిర్భయంగా అత్యంత దారుణంగా పొడిచి చంపి దస్తగిరి చేసిన హత్యా నేరం ఖండనీయం దండనీయం ఇది న్యాయవాదుల పై తరచుగా జరుగుతున్న పాశవిక దాడులకు మరో నిదర్శనం. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ముప్పై మూడు జిల్లాల బారసోసియేషన్స్ తమ తమ స్వీయ ఎదుగుదల తప్ప న్యాయవాదుల సంక్షేమానికి పెద్దపీట వేయకపోవడం గమనార్హం న్యాయవాదుల రక్షణ చట్టం కోసం రాజ్యంపై తిరుగులేని తిరుగుబాటు పోరాటం చేయడంలో ఆసాంతం విఫలం తూతూ మంత్రంగా ఉద్యమించడం దురదృష్టకరం.

హైకోర్టు సుప్రీం కోర్టులు న్యాయవాదుల్ని వారి హక్కుల రక్షణను పట్టించుకోకపోవడం కులాలు మతాలు వర్గాలుగా న్యాయవాదులంతా విడిపోయి అనైక్యత ప్రదర్శిస్తూ న్యాయవాద సమాజ హితం కోసం చిత్త శుద్ధితో ఉద్యమించక పోవడం న్యాయవాదులపై జరిగిన హత్య కేసుల్లో ముద్దాయిల పక్షాన రాజకీయ పెద్దల ప్రమేయం పోలీసుల పై వత్తిళ్లతో సాక్ష్యాధారాలు కనుమరుగయిపోవడం నత్త నడకన సాగదీసి సాగదీసి జరిగే న్యాయ విచారణ చివరకు సాక్ష్యాధారాల లేమి కారణంగా దోషులకు శిక్ష పడక వీగిపోవడం అయినా న్యాయ సమాజం మొద్దు నిద్రనుండి మేల్కోక పోవడం విడ్డూరం. ప్రభుత్వ పెద్దలకు న్యాయవాదులంటే హైకోర్టు కింది కోర్టుల్లో ప్రభుత్వ న్యాయవాద సహాయ న్యాయవాద వివిధ స్టాండింగ్ కౌన్సిల్ పదవులకోసం ఎగబడి తెగబడి పైరవీలు చేసే బికారిగాల్లనే ఓ చులకన భావన%ా నేరగాళ్లకు న్యాయవాదులను చంపినా సామాన్యుల్ని చంపినా పెద్దగా జరిగేదేంది చట్టం ఏం పీకుతుందిలే సాక్షుల్ని పోలీసుల్ని ప్రాసిక్యూటర్లనీ అవసరమైతే న్యాయమూర్తుల్ని సైతం ఏకంగా కొనేస్తం దర్జాగా నిర్దోషిగా బయటకొచ్చేస్తం అనే విశ్వాసం న్యాయవాదులపై దాడి చేస్తే సత్వరం కఠినంగా శిక్షింపబడతామనే భయం నేరస్తుల్లో లేకపోవడం ఇలా న్యాయవాదులపై జరుగుతున్న నిరంతర దాడులకు కర్ణుడి చావుకున్నన్ని కారణాలుండడం విశేషం. సంచలనం రేపిన వామన్ రావు నాగమణి న్యాయవాద దంపతుల దారుణ హత్యోదంతంపై నాటి తెలంగాణ ఫస్ట్ వుమెన్ చీఫ్ జస్టిస్ హిమాకోహ్లీ కోలివుడ్ పీరియడ్ లో వర్చువల్ కోర్టు విచారణలో మస్తుగా లొల్లి లొల్లి పెట్టింది. ధూం ధాం అన్నది అంతా తనకు వదిలేయమన్నది పోలీసు విచారణ హైకోర్టు పర్యవేక్షణలో నిష్పక్షపాతంగా జరిపిస్తనని నమ్మబలికింది. సీబీఐ కి కేసునప్పగించమని ప్రార్థిస్తే అవసరమే లేదన్నది. తదనంతరం పరిణామాల్లో కేసులో సాక్షాలు బలహీనపడడంతో కేసును రాష్ట్ర పోలీసుల నుండి సీబీఐ కి అప్పగించి కుంటే తమకు న్యాయం జరగదని వామన్ రావు తండ్రి సుప్రీం ధర్మాసనం ముందు కన్నీళ్లు పెట్టినా మనసు కరగని సుప్రీం ధర్మాసనం మల్ల గుల్లాలు పడుతూ కూని రాగాలు తీస్తూ ఇంకా తాత్సారం ప్రదర్శిస్తుండడం సర్వోన్నత న్యాయస్థానం సైతం న్యాయవాదులపై జరిగే హేయమైన దాడులు పట్ల ఉదాసీనత ప్రదర్శించడం శోచనీయం. మన మేధావివర్గం వహిస్తున్న మౌనం సమాజానికి ప్రజాస్వామ్యానికి ప్రమాదం. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కదం కదంపై లడ్నా సీకో బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఉఠో ఉఠో లడో లడో... ఆల్ బార్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ జంగ్ సైరన్ బాజావ్ బాజావో .రంగారెడ్డి జిల్లా కోర్టులో ఒకప్పటి నా సహచర మిత్రుడు సిటీ సివిల్ కోర్టు సీనియర్ న్యాయవాది జి.రాం రెడ్డి వద్ద జూనియర్ గా పనిచేసిన నా అనుజుడి శిష్యుడు, ఇబ్రాహీంపట్టం ముఫసిల్ కోర్టు నుండి తన న్యాయ ప్రస్థానాన్ని మొదలెట్టి మహేశ్వరం రాజేంద్రనగర్ కోర్టుల పరిధిని దాటి అంచెలంచెలుగా ఎదిగి రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదిగా ఒదిగి వివాదరహితుడుగా మంచి పేరు ప్రజాధరణ తెచ్చుకొని కక్షిదారులకు వృత్తిరీత్యా చక్కని సేవలందిస్తూ కాంగ్రేసస్ పార్టీకీ నిస్వార్థ న్యాయ సేవలందిస్తూ నిన్నటిదాకా మనతో కలిసి పనిచేసిన ఓ వికసిత న్యాయవాది ఇలా దారుణ హత్యకు గురికావడం నన్ను బాగా కలచివేసింది. ఈ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ శోక సంద్రంలో మునిగిన ఇజ్రాయిల్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు ఆ యేసు ప్రభువు పరలోకంలో శాశ్వత శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ ఇదే నా అక్షర భాష్పాంజలి. ముకుళిత హస్త నివాళి.

**ఇజ్రాయిల్ వకీల్ సాబ్ అమీర్ రహే.**

తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# అవినీతికి పాల్పడి ఎమ్మార్వో భూ రికార్డు మార్పు

**అబ్దుల్లాపూర్మెట్ ప్రజా స్వేచ్ఛ**
అబ్దుల్లాపూర్మెట్ మండలం. MRO గారు గతంలో చేసుకొని బ్రతకడానికి గవర్నమెంట్ వారు. సర్వే నంబర్ 7 లో మూడు ఎకరాల 21 SC మాదిగ కులం వారికి ఇనాం భూమి ఇచ్చినారు కానీ మండల MRO గారు వారికి తెలియకుండానే వారి రికార్డు మార్చి ఇతరుల పేరు మీద ఎక్కించినారు గవర్నమెంట్ ఇచ్చిన భూమి ఇనాం భూమి ప్రభుత్వాధికారులకే మార్చకూడదని తెలిసినా కానీ లంచాలకు అవినీతికి పాల్పడి రికార్డు మార్చినారు మరియు రెండు రిజిస్టర్ సెల్ డీడ్ ఉన్నా కానీ ప్రజానాయకులకు ధరణి కొత్త పాస్ బుక్కులు ఇచ్చినారు బాధితులు మా భూమి రికార్డు ఎలా మారిందని దరఖాస్తులు ఎన్ని పెట్టుకున్నా కానీ సమాధానం చెప్పడం లేదు గతంలో ఇదే మండలంలో ఒక ఎమ్మార్వో గారిని భూమి తగాదాలలో సజీవదహనం చేసినా కానీ వీరు తీరు మారుతలేదు ఒక ప్రభుత్వ అధికారులై ఉండి లంచాలకు లోబడి ఇలా రికార్డు మార్చడం సరైన పద్ధతి కాదు మేము పెట్టుకున్న దరఖాస్తులకు సమాధానం చెప్పండి సార ఏ సూరి శివయ్య కొడిశెల బాలరాజు కోడిశెల నర్సింగ్ కోడిశెల



పెంటయ్య కొడిశెల యాదయ్య కొడిశల గిరీష్ ఏ సూరి లక్ష్మణ్ ఏ సూరి రాములు ఏ సూరి బాబయ్య ఏ సూరి రామకృష్ణ ఏ సూరి లక్ష్మయ్య చంచల బాబు ముకునూరి జగదీష్ రేపాక కార్తీక్ రేపాక కిషన్ మాదారం శ్రీశైలం మాదారం కిషన్ చంచల గోపాల్ , ఏసూరి లక్ష్మణ్ కొడిశాల అశోక్ కోడిశెల జంగయ్య కొడిశెల రాజు 22 మంది రైతులకు అప్పటి ప్రభుత్వం ఏడు సర్వే నెంబర్లు మూడు ఎకరాలు 21 భూమి ప్రభుత్వం వీరికి ఇచ్చినది బాటసింగారం గ్రామంలో అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ ఇబ్రహీంపట్నం మండల్ అబ్దుల్లాపూర్మెట్ మండల్ ఎమ్మార్వో గార్లకు సామాన్య



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజల ఏమి చేయరు అని భూ రికార్డులు మార్చి ఇతర పేరు మీద ఎక్కించి సామాన్లు ఎంతోగానో బాధపెడుతున్న ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో మరియు అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో మీద చర్య తీసుకోమని గౌరవ ఆర్డిఓ గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి ఈ యొక్క ప్రజా స్వేచ్ఛ పేపర్ తరపున బాధితులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాము గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఆహ్వానించనియా సంఘటన జరగకుండా లంచగొండి ఆఫీసర్లను పై అధికారులైన చర్యలు తీసుకోవాలని మనవి

# కోనపూరి సోదరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

**-మాజీ ఎమ్మెల్యే పైళ్లతో పాటు ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు**





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి మార్చి 26 వలిగొండ**

మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి అజ్ఞాత జీవితాన్ని వదిలిన సోదరులు కొనపూరి సాంబశివుడు రాములు ప్రత్యేక తెలంగాణ మలివిడత ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన యోధులని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గోకారం స్టేజీల వద్ద కోనపూరి అయిలయ్య అలియాస్ సాంబశివుడి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కోనపూరి స్వర్ణలత అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో క్రియాశీలకంగా ఉండాల్సిన వ్యక్తులు భౌతికంగా దూరం మవడం బాధాకరమన్నారు కొనపూరి సోదరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ పోలిట్ బ్యూరోగా సాంబశివుడు రాష్ట్ర నాయకుడిగా రాములు తెలంగాణ ఉద్యమంలో ప్రజల మధ్యన ఉండి పోరాటం చేశారన్నారు తెలంగాణ రాష్ట్రానికి అంకితమయ్యారని కొనియాడారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి కొమురెల్లి సంజీవరెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోనపురి కవిత రాములు పడమటి మమతా నరేందర్ రెడ్డి దేగల పాండు యాదవ్ దేశబోయిన సూర్యనారాయణ యాదవ్ మాద లావణ్య శంకర్ గౌడ్ కొమురెల్లి బాలకృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అప్రోజ్ కోనపురి శ్రీశైలం ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామశాఖల అధ్యక్షులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం





**ఆపరేషన్ చేయించి ఆదుకున్న మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు**

**-అన్ని ఆసుపత్రిలో బాలికకు శస్త్ర చికిత్స**

**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి మార్చి 26 మెట్ పల్లి**

మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు ఇప్పటికే ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్సరాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బీ. భవ్యశ్రీ అను బాలిక రాధా ధర్మరాజుల కుమార్తె. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది.ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమనించి తమకు చెందిన హైదరాబాదులోని కొంపల్లిలో గల అన్ని ఉమెన్స్ ఆసుపత్రిలో అడ్మిషన్ ఇప్పించి చికిత్స ప్రారంభించారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చాతిలో ఏర్పడిన కణతి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు వివరించి ఆపరేషన్ చేయాలని సూచించారు. తల్లిదండ్రుల అనుమతి మేరకు ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేసి చాతిలో పేరుకుపోయిన కణతిని తొలగించారు. ఈ ఆపరేషన్ కు బయట ఆసుపత్రుల్లో సుమారు రూ. 80 వేల వరకు ఖర్చు అవుతుండగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఆసుపత్రి నిర్వాహకులు మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ను ఉచితంగానే చేశారు. బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహించిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చిట్నేని హేమా రెడ్డి రఘులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఉచిత ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన సందర్భంగా మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇఫ్తార్ విందులు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి..

**-మతసామరస్యా నికి ప్రతీకగా నిలుస్తాయి**

**-ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరైన నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్**








**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి కరీంనగర్, మార్చి 26**

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయంది...గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా మారుతాయని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు, ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఆధ్వర్యంలో కాశ్మీర్ గడ్డ ఐబీఏ గార్డెన్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కు, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం మాజీ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు అలుగునూర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికారు, ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జుర వండ్లు, డ్రైఫ్రూట్స్ ఏర్పాటు చేసి రోజును విరమింపజేశారు. ఈసందర్భంగా మాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. సనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. ఏడాదిలో 11 నెలలు తమ కోసం, ఒక నెల రమాజన్ మాసం మొత్తం అల్లాహ్ కోసం కేటాయించి, చిన్న తప్పు చేయకుండా, చెడుకు దూరంగా ఉండి పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించడం అంటే ఏకేశ్వరుడైన అల్లాహ్ కరుణా కటాక్షములు పొందడమేనన్నారు. అనంతరం ఇస్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కు పూలమాలలు, శాలువాతో ఇస్లామీయ సంప్రదాయ బద్ధంగా ఎంఐఎం నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ దావాతే ఇఫ్తార్ విందుకు ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 4వేల మందికి పైగా హాజరై విజయవంతం చేశారు. హాఫిజ్ యూసుఫ్ సమాజ్ ముగ్రిబ్ నదివించగా,మౌలానా అలీముద్దీన్ నిజామి,మౌలానా ఘుఫ్రాన్ దుఆ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, అలిబాబా, అజర్ దబీర్, ఉమ్మడి జిల్లా ఎంఐఎం నాయకులు, నగర ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు,ఎంఐఎం అభిమానులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు.

# యువత గుండెను భద్రంగా కాపాడుకోవాలి

**- ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ జగన్నాథం**





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి మార్చు 26 భైంసా**

ప్రస్తుతం మారుతున్న పరిస్థితుల దృశ్య యువత తమ గుండె ను పదిలంగా కాపాడుకోవాలని ఆదిత్య ఆసుపత్రి ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ జగన్నాథం సూచించారు, ముఖ్యంగా యువత గుండె భద్రతపై నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు, ఛాతిలో నొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తితే తక్షణమే వైద్యులను సంప్రదించాలని తెలిపారు, మంచి ఆహారం వ్యాయామం తగిన సమయానికి నిద్రపోవడం వంటివి గుండెపోటు నివారణకు మార్గమని తెలిపారు, మోతాదుకు మించి ఆల్కహాల్ సేవించడం అధికంగా పొగ తాగడం కొవ్వు పదార్థాలను అధికంగా తీసుకోవడం గుండె పోటుకు కారణాలు అవుతాయని అన్నారు, 35 సంవత్సరాలు దాటిన వారు తప్పకుండా ఒకసారి గుండె పరిచయం చేసుకోవాలని సూచించారు,

# లలితకళా సమితి అధ్యక్షులు గా గోధుర్ మురళి

**-ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్య**





**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి మార్చి 26 మెట్ పల్లి**

లలితకళా సమితి నూతన అధ్యక్షులుగా గోధుర్ మురళి, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం లలితకళాసమితి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లుగా ప్రస్తుత అధ్యక్షులు మట్టెల గంగాధర్, లలితకళాసమితి కన్వీనర్ & న్యాయ సలహాదారులు మరియు జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి లు ప్రకటించారు. నూతన కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా మట్టెల గంగాధర్, ఉపాధ్యక్షులుగా తిరుక్కోవేల లక్ష్మణస్వామి, దేశిరాజు అంజయ్య, బండారి గంగారాం, కోశాధికారిగా తంగళ్లపల్లి నవీన్ కుమార్, సహాయ కార్యదర్శులుగా మహేందర్, సొప్పరి శ్రీనివాస్, జగదీశ్వర్, మద్రి భాస్కర్, సలహాదారులుగా సౌదాల కమలాకర్, మాన్కల గంగాధర్, అందె మారుతి, ఇల్లేందుల అరుణ్ కుమార్, పరాంకుశం నర్సయ్య, నాట్యాచార్యులుగా భూపతి గౌడ్, పిన్నమ్ శెట్టి మధు, బండి చంద్రశేఖర్, అనిల్, మీడియా ఇంచార్జ్ లు గా ఎలిగేటి కృష్ణ, గంగా శ్రీనివాస్, సంజీవ్, దుంపేట స్వామిగౌడ్, తరి రాజశేఖర్,కార్యవర్గ సభ్యులుగా రాజారామ్, యస్. ఏ. రాజు, పి.ఎల్.రెడ్డి, ఎం.డి. షాబీర్,ఎం.విజయ్,దినేష్, నాగభూషణ్,బండి రవి, బి. భూమయ్య లను ఎన్నుకున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు.

# బాధితులకు అండగా రెడ్ క్రాస్ సంస్థ



**పెద్దమందడి. ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి 26.**

వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, అల్వాల గ్రామం లో, గత కొన్ని రోజుల క్రితం నక్క అంజన్నమ్మ గుడిసె విద్యుత్ సర్క్యూట్ వల్ల దగ్గమై ,2 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న వనపర్తి రెడ్ క్రాస్ సంస్థ, బుధవారం హైదరాబాద్ రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మెన్ మరియు డి.యం.హెచ్.ఓ ఆలే శ్రీనివాసులు, నుండి నూతన గుడిసె నిర్మాణానికి బాధితులకు రెండు తార్పలిన్ కవర్లు, వంట సామగ్రి, దుప్పట్లు, టవల్స్, మొదలైనవి,అందించారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ జిల్లా సభ్యుడు శ్రీ అహ్మద్ , సి హెచ్ ఓ భాస్కర్, సూపర్ వైజర్ మహేష్, ఓం ప్రకాష్, ఆరోగ్య కార్యకర్తలు లక్మన్ భారతి, గ్రామస్తులు గౌని బలరెడ్డీ, సుదర్శన్ రెడ్డి, నక్క కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## వరుస లాభాలకు బ్రేక్.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..



దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇటీవల వరుసగా ఏడు సెషన్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు గురువారం భారీగా పతనమయ్యాయి. యూఎస్ టారిఫ్ విధానాల్లో స్పష్టత లేకపోవడం.. చమురు ధరల పెరుగుదల.. ఇటీవల మార్కెట్‌లో ర్యాలీ కొనసాగుతుండడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ 78,167.87 గరిష్ఠానికి చేరుకుంది. ప్రారంభంలోనే 150.68 పాయింట్లు లాభపడింది. ఆ తర్వాత సెన్సెక్స్ అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. దాంతో ఒక దశలో 822.97 పాయింట్లు పతనమైంది. ఇంట్రాడేలో 78,167.87 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 77,194.22 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 728.69 పాయింట్లు తగ్గి.. 77,288.50 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 181.80 పాయింట్లు పతనమై.. 23,486.85కి చేరింది. నిఫ్టీలో ఇండస్ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌సీఎల్ టెక్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్, ఎంఅండ్ఎం, టైటాన్ కంపెనీ, బ్రిటానియా లాభపడ్డాయి. ఎన్టీపీసీ, టెక్ మహీంద్రా, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, బీపీసీఎల్, యాక్సిస్ బ్యాంక్, అపోలో హాస్పిటల్, ఇన్ఫోసిస్, విప్రో నష్టపోయాయి.యూఎస్ వాణిజ్య విధానంపై అనిశ్చిత మధ్య పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కొన్ని దేశాలకు టారిఫ్ నుంచి మినహాయింపులు ఉంటాయని ప్రకటించారు. అయితే, ఈ విషయంలో స్పష్టత కొరవడింది. ఈ అస్పష్టత కారణంగా భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను అస్థిరపరించింది. గతవారంలో దలాల్ స్ట్రీట్‌లో ర్యాలీ కొనసాగింది. ఈ క్రమంలో గురువారం పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ ఒత్తిడికి గురైంది. ఫలితంగా సూచీలు పతనమయ్యాయి.

## శామ్ సంగ్‌కు షాక్ ఇచ్చిన కేంద్రం.. ఏకంగా రూ.5,154 కోట్ల జరిమానా..!




దక్షిణ కొరియాకు ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ శామ్ సంగ్‌కు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చింది. కంపెనీతో పాటు అధికారులకు 601 మిలియన్ డాలర్ల పన్నులతో పాటు జరిమానా విధించింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ.5,154 కోట్లు. టెలికాం పరికరాలకు సంబంధించిన దిగుమతి సుంకాన్ని తప్పించుకునేందుకు అవకతవకలకు పాల్పడిందన్న కారణంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతేడాది భారత్‌లో కంపెనీ సుమారు రూ.8,183 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా.. భారీ పన్ను, జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నది. అయితే, శామ్ సంగ్ టాక్స్ ట్రిబ్యునల్ లేదంటే కోర్టులో సవాల్ చేసే అవకాశం ఉన్నది. శామ్ సంగ్ కంపెనీ నెట్‌వర్క్ విభాగం 'రిమోట్ రేడియో హెడ్' అనే డివైజ్‌తో పాటు పలు టెలికాం పరికరాలను దిగుమతి చేస్తున్నది.ఈ డివైజ్ 4జీ కమ్యూనికేషన్ వ్యవస్థలో మొబైల్ టవర్‌కు కీలకం. ఈ పరికరాలకు 10 నుంచి 20శాతం వరకు సుంకాలు విధించే అవకాశం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ, దిగుమతి సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఆయా పరికరాలను తప్పుగా వర్గీకరించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2018 నుంచి 2021 మధ్య దక్షిణ కొరియా, వియత్నాం నుంచి 784 మిలియన్ డాలర్ల (రూ.6,717కోట్లు) విలువైన పరికరాలు దిగుమతి చేసుకున్నా.. ఎలాటి పన్ను చెల్లించలేదని సంబంధిత వర్గాలు చెప్పాయి. కస్టమ్ సుంకాలను తప్పించుకునేందుకు శామ్ సంగ్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు పత్రాలను సమర్పించిందని ప్రభుత్వ విచారణలో తేలింది. సదరు కంపెనీ వ్యాపార నీతి, పరిశ్రమ ప్రమాణాలను ఉల్లంఘించిందని కస్టమ్స్ కమిషనర్ సోనాల్ బజాజ్ పేర్కొన్నారు. లాభాలను పెంచుకునే ఉద్దేశంతో మాత్రమే శామ్ సంగ్ అవకతవకలకు పాల్పడిందని కస్టమ్స్ అధికారులు పేర్కొంటున్నారు. 2021లో కస్టమ్స్ అధికారులు ముంబయి, గురుగ్రామ్‌లోని శామ్ సంగ్ కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో పలు పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత కంపెనీకి చెందిన సీనియర్ అధికారులను కస్టమ్స్ విచారించింది. ఆర్ఆర్‌హెచ్ ట్రాన్సీవర్ కేటగిరిలో ఉందని.. అది కూడా సుంకాలకు లోబడి ఉందని ప్రభుత్వం పేర్కొంది. అయితే, కంపెనీ మాత్రం వ్యతిరేకించింది. ఆర్ఆర్‌హెచ్ ట్రానీవర్‌గా పని చేయదని, దాంతో టారిఫ్ మినహాయింపులకు అర్హత, దిగుమతి సుంకాలు విధించరాదని కంపెనీ వాదిస్తున్నది. ఈ క్రమంలోనే కంపెనీకి కేంద్రం ఏడుగురు శామ్ సంగ్ ఎగ్జిక్యూటివ్‌లకు రూ.694 కోట్ల వ్యక్తిగత జరిమానా, మరో రూ.4460కోట్లు కంపెనీకి పన్ను విధించింది.

## ఆ ఓలా స్కూటర్ల డెలివరీలు షురూ..!



ఎస్1ఎక్స్ ప్లస్ ఇప్పుడు 11 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని, 125 కిలోమీటర్ల గరిష్ట వేగంతో లాంచ్ చేశారు. ఈ స్కూటర్ 242 km వరకు ఐడీసీ పరిధిని కూడా కలిగి ఉంది. సింగిల్-ఛానల్ ఏబీఎస్‌తో ఫ్రంట్ డిస్క్ బ్రేక్, ఫిజికల్ కీ ఉంటుంది.ఓలా ఎస్1 ఎక్స్ మూడు బ్యాటరీ ప్యాక్‌లతో అందుబాటులో ఉంటుంది. 2 కేడబ్ల్యూహెచ్, 3 కేడబ్ల్యూహెచ్, 4 కేడబ్ల్యూహెచ్ వేరియంట్స్‌లో కొనుగోలు చేయవచ్చు. ఈ స్కూటర్ గరిష్ట శక్తి 7 కేడబ్ల్యూకు పెరిగింది. ఈ స్కూటర్ దీని గరిష్ట వేగం గంటకు 123 కి.మీ.ఓలా ఎస్1ప్రో ప్లస్ కొత్త ఫ్లాగ్లిప్ ఎలక్ట్రిక్ స్కూటర్. ఇది డ్యూయల్-ఛానల్ యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, రిమ్ డెకాల్స్, డై-కాస్ట్ గ్రాబ్ హ్యాండిల్, టూ టోన్ సీటు, 13 కేడబ్ల్యూ మోటారుతో వస్తుంది. ఈ స్కూటర్ గరిష్ట వేగం 141 కిలో మీటర్లుగా ఉంటే అలాగే ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 320 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందిఓలా ఎస్1ప్రో 3 కేడబ్ల్యూహెచ్, 4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 242 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఈ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 125 కి.మీగా ఉంది.అలాగే ఓలా మూవ్ ఓస్ 5 బీటా కోసం ఆసక్తి ఉన్న కస్టమర్ల కోసం రిజిస్ట్రేషన్లను ప్రారంభించినట్లు ఓలా ఎలక్ట్రిక్ అధికారికంగా ప్రకటించింది. కంపెనీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో పోస్ట్ ద్వారా ఈ ప్రకటన చేశారు. జెన్-1, జెన్-2 ఎలక్ట్రిక్ స్కూటర్లు రెండింటికీ బీటా సాఫ్ట్వేర్ అందుబాటులో ఉంది. అయితే కొత్తగా ప్రారంభించిన జెన్-3 3 ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇప్పటికే మూవ్ ఓఎస్-5తో వస్తుంది.

# స్పోర్ట్స్

## మూడు ఫార్మాట్లలో ఆడేందుకు శ్రేయాస్ అయ్యర్ సిద్ధం

### -మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ



గత ఏడాది కాలంలో శ్రేయాస్ అయ్యర్ బ్యాటింగ్ మెరుగుపడిందని భారత జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పేర్కొన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అయ్యర్ పంజాబ్ కింగ్స్‌కు నాయకత్వం వహిస్తున్నాడు. గుజరాత్ టైటాన్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచులో 42 బంతుల్లోనే అజేయంగా 97 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. గుజరాత్‌కు 244 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 232 పరుగులు చేసి ఓటమిపాలైంది. బీసీసీఐ మాజీ చైర్మన్ మాట్లాడుతూ శ్రేయాస్ అయ్యర్ తన స్థాయిని పెంచుకున్నాడని.. భారత్ తరఫున మూడు ఫార్మాట్‌లలో ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడన్నారు. కొన్ని సమస్యల తర్వాత అయ్యర్ ఆట మెరుగుపడడం చాలా ఆనందంగా ఉందన్నారు. శ్రేయాస్ అయ్యర్ ప్రస్తుతం టీమిండియా వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చోటు దక్కించుకున్నాడు. టీ20లు, టెస్టు జట్టులో చోటు సాధించేందుకు ఇబ్బందిపడుతున్నాడు.ఇటీవల ముగిసిన చాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా అయ్యర్ నిలిచాడు. ఈ ఐసీసీ టోర్నీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి భారత్ టైటిల్‌ను గెలిచింది. గత సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతని కెప్టెన్సీలో కేకేఆర్ విజేతగా నిలిచింది. ఈ ఐపీఎల్ సీజన్‌కు ముందు జరిగిన వేలానికి ముందు కేకేఆర్ నుంచి బయటకు వచ్చారు. వేలంలో పంజాబ్ కింగ్స్‌కు భారీ ధరకు అయ్యర్‌ను కొనుగోలు చేసి.. కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. మంగళవారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే గెలిచింది. ఈ మ్యాచ్‌లో 97 పరుగులు చేసి అయ్యర్ కీలకపాత్ర పోషించారు. ఏ జట్టుకైనా కెప్టెన్‌గా అరంగేట్రం చేసిన సమయంలో అత్యధిక స్కోర్ సాధించిన మూడో బ్యాట్స్‌మెన్‌గా ఘనత సాధించాడు. ఈ జాబితాలో సంజు శాంసన్ అగ్రస్థానంలో ఉన్నాడు. 2021లో రాజస్థాన్ కెప్టెన్‌గా అరంగేట్రం చేసిన సమయంలో పంజాబ్ కింగ్స్‌పై 119 పరుగులు చేశాడు. 2021లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లో మయాంక్ అగర్వాల్ 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచి రెండోస్థానంలో ఉన్నాడు.


## ఛాంపియన్స్ ట్రోఫీ సెలెక్షన్..

### డైరెక్ట్‌గా రోహిత్ శర్మపై సిరాజ్ కామెంట్స్! ఏమన్నాడంటే..?




ప్రస్తుతం క్రికెట్ అభిమానులంతా ఐపీఎల్ మూడ్‌లో ఉన్నారు. ఐపీఎల్ కంటే ముందు టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడంతో ఫుల్ ఖుషీ అయిన భారత క్రికెట్ అభిమానులు ఆ తర్వాత.. ఐపీఎల్ రాకతో ఎవరి టీమ్స్‌కు వాళ్లు సపోర్ట్స్‌గా మారిపోయారు. ఇప్పటికే అన్ని టీమ్స్ ఒక్కో మ్యాచ్ ఆడేశాయి. మంగళవారం అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్‌పై పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ తర్వాత టీమిండియా క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న మొహమ్మద్ సిరాజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాకపోవడంపై స్పందిస్తూ.. "రోహిత్ శర్మ ఎల్లప్పుడూ జట్టుకు ఏది మంచిదో అదే చేస్తాడు. దుబాయ్‌లో ఫాస్ట్ బౌలర్లతో పెద్దగా ఉండదని అతనికి తెలుసు, అందుకే అతను జట్టులోకి స్పిన్నర్లను తీసుకొని ఛాంపియన్స్ ట్రోఫీని గెలిపించాడు." అని మొహమ్మద్ సిరాజ్ అన్నారు. ఈ విషయంపై గతంలో కూడా ఒకసారి స్పందించిన సిరాజ్.. సెలెక్ట్ అవ్వడం తన చేతుల్లో లేదని, కేవలం బాల్ మాత్రమే తన చేతుల్లో ఉందని, నేను ఏదైనా చేస్తే దాంతోనే చేయాలని సిరాజ్ తెలిపాడు. ఇప్పుడు రోహిత్ శర్మను ఉద్దేశిస్తూ.. అతను తీసుకున్న నిర్ణయం సరైందే అని పేర్కొన్నాడు.గా, వన్డేలో మంచి రికార్డు కలిగి ఉన్న సిరాజ్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. బుమ్రా గాయపడినా.. కూడా సిరాజ్‌ను కాకుండా, కొత్త కుర్రాడు హర్షిత్ రాణాను జట్టులోకి తీసుకున్నారు కానీ, సిరాజ్‌ను మాత్రం కన్సిడర్ చేయలేదు. దీనిపై కెప్టెన్ రోహిత్ శర్మ అప్పుడే క్లారిటీ ఇచ్చాడు. సిరాజ్ కొత్త బాల్‌తో అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నా.. పాత బాల్‌తో అంతే ఎఫెక్టివ్‌గా ఉండలేకపోతున్నాడని, అందుకే అతన్ని పక్కనపెడుతున్నట్లు వెల్లడించారు. మరి సిరాజ్ ఈ ఐపీఎల్‌లో తన సత్తా చాటి, ఐపీఎల్ తర్వాత జరగబోయే సిరీస్‌ల కోసం టీమిండియాలోకి తిరిగి వస్తాడో లేదో చూడాలి.

## డికాక్ ఖతర్నాక్ ఇన్నింగ్స్.. బోణీ కొట్టిన కోల్‌కతా..!



ఐపీఎల్ 18వ సీజన్‌ను ఓటమితో ఆరంభించిన కోల్‌కతా నైట్ రైడర్స్ బోణీ కొట్టింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్ క్వింటన్ డికాక్(97 నాటౌట్) అజేయ అర్ధ శతకంతో చెలరేగి జట్టుకు విజయాన్ని అందించాడు. మొదట బంతితో రాజస్థాన్ రాయల్స్‌ను కట్టడి చేసిన కోల్‌కతా ఆపై 152 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. టర్నింగ్ అవుతున్న పిచ్‌పై ఓపెనర్ డికాక్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ(18 నాటౌట్) సహకారంతో జట్టును గెలుపు దిశగా నడిపాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన 18వ ఓవర్లో 4, 6, 6 బాదిన డికాక్ కోల్‌కతాకు సూపర్ విక్టరీని కట్టబెట్టాడు. దాంతో, తొలి సీజన్ చాంపియన్ రాజస్థాన్‌కు వరుసగా రెండో ఓటమి మూటగట్టుకుంది.డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా పంజా విసిరింది. గువాహటిలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన కేకేఆర్ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఓపెనర్ క్వింటన్ డికాక్(97 నాటౌట్ : 61బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లు) చివరిదాకా నిలబడి జట్టును గెలిపించాడు. స్వల్ప ఛేనదలో ఓపెనర్ మోయిన్ అలీ(5) వెనుదిరిగాక.. కెప్టెన్ అజింక్యా రహానే(18)లు వెనుదిరిగిన తన మార్క్ షాట్లతో చెలరేగాడు డికాక్. ఇంప్యాక్ట్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ(18 నాటౌట్) సాయంతో కోల్‌కతా స్కోర్‌బోర్డును నడిపించాడు. దాంతో, 11 ఓవర్లకు కోల్‌కతా 2 వికెట్ల నష్టానికి 80 పరుగులు చేసింది. స్పిన్నర్లతో ఒత్తిడి పెంచే ప్రయత్నాన్ని తిప్పికొట్టిన ఈ లెఫ్ట్ హ్యాండర్. ఆర్చర్ బౌలింగ్‌లోవరుసగా 4, 6 బాది..మరో సిక్సర్‌తో రాజస్థాన్‌కు రెండో ఓటమి ఖాయం చేశాడు.




# నీలిరంగు చీరలో చందమామలా శ్రీలీల!

యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కవే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి.ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది.కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కీ అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది.అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కీ బ్యూటీ.ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.




# 'ఆర్‌సీ16' నుంచి స్పెషల్ అప్‌డేట్.?

గేమ్ ఛేంజర్ వంటి డిజాస్టార్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ ఆర్‌సీ16. ఈ సినిమాకు 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. బాలీవుడ్ నటుడు 'మీర్జాపూర్' వెబ్ సిరీస్‌లో మున్నాభాయ్యగా నటించిన దివ్యేందు శర్మ ఇందులో విలన్ పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ రాబోతున్నట్లు తెలుస్తుంది.రామ్ చరణ్ బర్త్‌డే కానుకగా ఆర్‌సీ16 నుంచి రామ్ చరణ్ ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో ఇప్పటినుంచే ట్రెండింగ్ మొదలయ్యింది. అయితే ఈ అప్‌డేట్‌కి సంబంధించి నేడు రాత్రివరకు క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు కనిపిస్తుంది. మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ పాన్‌ఇండియా ప్రాజెక్ట్‌లో కన్నడ చక్రవర్తి శివరాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించబోతున్నాడు.

# అమ్మడు జోరు ఇప్పట్లో ఆగేలా లేదుగా..

మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది.తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ.ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది.ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది.రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.






# మిషిన్ గన్‌తో వీరుడిలా..

## వర్షాన్ని తట్టుకుని నిలబడి ఉన్న నాని లుక్ అదుర్స్

నేచురల్ స్టార్ నాని సినిమాలకి ఆడియన్స్‌లో ఎంత క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన నటించిన సినిమాలకి మినిమం రెస్పాన్స్ వస్తుంది. ఇక ఇటీవల పంథా మార్చారు. ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్స్‌పై దృష్టి పెడుతూ ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా నాని 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ అనే మూవీ చేస్తున్నారు. మ్యాడ్ మ్యాక్స్ స్టైల్ షేడ్స్‌తో మిక్స్ చేసిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో మేకర్స్ తెరకెక్కిస్తున్నారు. ఇటీవల ఈ మూవీ నుంచి 'రా స్టేట్‌మెంట్' పేరుతో ఓ వీడియో రిలీజ్ కాగా, ఇందులో వినిపించిన డైలాగ్?లు, నాని లుక్, గెటప్ అన్నీ ఊరమాస్? అన్నట్టుగా ఉన్నాయి.ఇక నాని గెటప్ అయితే అదిరిపోయింది. రెండు జడలతో రా అండ్ రస్టిక్ లుక్?లో కనిపించి సినిమాపై అంచనాలు మరింత పెంచేశాడు. ఇక తాజాగా విడుదలైన నాని లుక్ పోస్టర్ ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. మిషిన్ గన్ తో, వీరుడిలా కనిపిస్తున్న నాని వర్షాన్ని తట్టుకుని నిలబడి కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్ చూస్తుంటే వెండితెరపై హైవోల్టేజ్ వైబ్ దక్కడం గ్యారెంటీ అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. 1980ల కాలాన్ని ఆధారంగా మ్యాడ్ మ్యాక్స్ శైలిలో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా బడ్జెట్ సుమారు 110–120 కోట్లు వరకు ఉండే అవకాశం ఉంది. 2026 మార్చి 26న ఈ చిత్రం రిలీజ్ కానుందని మేకర్స్ ప్రకటించారు. కాని అదే సమయానికి రామ్ చరణ్–బుచిబాబు దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా కూడా విడుదల కావొచ్చనే టాక్ నడుస్తుంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492